TGTEL/25/A0827

# ప్రజా దివాస్

తెలుగు దినపత్రిక


## విలేఖరులు కావలెను

అసలైన అక్షర జ్ఞానాన్ని వెలియజేస్తూ... విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ... ప్రజల సాధకబాధకాల్లో మమేకమై పరిష్కార మార్గాలపై ప్రేరణ కలిగించాలి అనుకుంటున్నారా..? బాధ్యతాయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా...? అయితే రండి... అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..

సెల్ : 9440060406

నియోజకవర్గ ఇంచార్జ్‌లు, జిల్లా స్టాఫర్‌లు మండల రిపోర్టర్‌లు కావలెను...



సంపుటి : 1 | సంచిక :109 | prajadivvs57@gmail. com | శుక్రవారం , ఫిబ్రవరి-13 , 2026 | ఎడిటర్: ఎస్ ఎన్ డి మౌనిక రవికుమార్ | పేజీలు : 4 | వెల : 3/-


## మోదీ విదేశీ పర్యటనల ఖర్చు 462.58 కోట్లు

- 2021-2025 మధ్య 43 దేశాల సందర్శన
- అమెరికా పర్యటనలకే అత్యధిక వ్యయం



ప్రధాని మోడీ విదేశీ పర్యటనలపై అయ్యే ఖర్చుపై కేంద్ర ప్రభుత్వం కీలక గణాంకాలను వెల్లడించింది. 2021 నుండి 2025 మధ్య కాలంలో అంటే గత నాలుగేళ్లలో ప్రధాని చేసిన విదేశీ ప్రయాణాల కోసం భారత ఖజానా నుండి సుమారు రూ. 462.58 కోట్లు ఖర్చు చేసినట్లు అధికారిక గణాంకాలు పేర్కొంటున్నాయి. మొత్తం 43 దేశాలను సందర్శించి, అంతర్జాతీయ వేదికలపై దౌత్య సంబంధాల బలోపేతానికి కృషి చేశారు.



# ఎయిర్‌పోర్టులకు అనుమతులివ్వండి

## మామునూరు పనులు ప్రారంభించండి

- కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడికి సీఎం రేవంత్ వినతి
- కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో సీఎం భేటీ
- గాంధీ సరోవర్ ప్రాజెక్టు శంకుస్థాపనకు ఆహ్వానం
- రక్షణ భూములను బదలాయింపు చేయాలని విన్నపం

**న్యూఢిల్లీ:** వరంగల్ మామునూరు ఎయిర్‌పోర్టు పనులు త్వరగా ప్రారంభించాలని సీఎం రేవంత్‌రెడ్డి కేంద్రాన్ని కోరారు. తెలంగాణ రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనలో బిజీబిజీగా ఉన్నారు. ఇందులో భాగంగా కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడితో భేటీ అయ్యారు. రాష్ట్రంలో నాలుగు కొత్త ఎయిర్‌పోర్టుల అభివృద్ధి కోసం అవసరమైన అనుమతులు, సహాయం కోరారు. భేటీలో మామూనూరు , కొత్తగూడెం, అంతర్గాం, ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టులకు సంబంధించిన పలు అంశాలు చర్చకు వచ్చాయి. మామూనూరు విమానాశ్రయానికి భూ సేకరణ పూర్తి కావడంతో, అవసరమైన నిర్మాణ పనులు వెంటనే చేపట్టాలని కేంద్ర మంత్రికి సీఎం రేవంత్ రెడ్డి వినతి చేశారు. అలాగే, కొత్తగూడెం ఎయిర్‌పోర్ట్ కోసం పాల్వంచలో

మిగతా 2 లో



## 44వేలకు పైగా జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు

- పారదర్శకంగా అర్హులందరికీ న్యాయం
- సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి

2



## లంబోర్గిని ప్రమాద కేసు

- డ్రైవర్ డ్రామాకు కోర్టు చెక్..
- వ్యాపారి కుమారుడి అరెస్ట్
- ఢిల్లీ ఆస్పత్రిలో అదుపులోకి తీసుకున్న పోలీసులు



## జాహ్నవి కుటుంబానికి 262 కోట్ల పరిహారం

- రెండేళ్ల తర్వాత దక్కిన న్యాయం
- సియాటెల్ నగర యంత్రాంగం చారిత్రాత్మక నిర్ణయం
- అమానవీయంగా ప్రవర్తించిన అధికారుల బర్తరఫ్

## రాహుల్ గాంధీ సభ్యత్వం రద్దు చేయాలి

లోక్‌సభలో బీజేపీ ఎంపీ తీర్మానం

రాహుల్‌గాంధీ సభ్యత్వాన్ని రద్దు చేయాలని బీజేపీ ఎంపీ నిషికాంత్ దూబె గురువారం లోక్‌సభలో తీర్మానాన్ని ప్రవే శపెట్టారు. ఆయన వ్యాఖ్యలతో దేశాన్ని తప్పదోవ పట్టిం చారని ఆరోపిస్తూ నిషికాంత్ ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు.






## పంచాయతీలకు మరో 387 కోట్లు

2

ఫలించిన మంత్రి సీతక్క వినతి

# నేడు మున్సిపల్ ఎన్నికల ఫలితాలు

- ఉదయం 8 గంటల నుంచి ఓట్ల లెక్కింపు
- ఏర్పాట్లు పూర్తి చేసిన ఎన్నికల అధికారులు





2

## కార్మిక చట్టాలకు నిరసనగా భారత్ బంద్

- సింగరేణిలో పూర్తిగా నిలిచిన పనులు
- ప్రభుత్వ, ప్రైవేటు సేవలకు అంతరాయం
- రవాణా రంగంలో కొంతమేర ప్రభావం

తెలంగాణలో పలుచోట్ల ఆందోళనలు



## పరిశ్రమలలో అగ్ని ప్రమాదాలపై అప్రమత్తం

2

- అధికార యంత్రాంగం పటిష్ట చర్యలు తీసుకోవాలి
- ముందు జాగ్రత్త చర్యలపై అధికారులతో సీఎస్ సమీక్ష

## ఎగిరేది గులాబీ జెండాయే

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్ కార్పొరేషన్‌ను ఎన్ని కార్పొరేషన్లు చేసినా ఎగిరేది మాత్రం కచ్చితంగా గులాబీ జెండానేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అబద్ధపు హామీలతో అరిచేతుల వైకుంఠం చూపి అధికారం దక్కించుకుందని కేటీఆర్ విమర్శించారు.

3



## పార్టీ పెట్టడం పక్కా

- ఉద్యమకారులకు అన్యాయం జరిగింది
- అందుకే మళ్లీ పోరాటం చేయాల్సి వస్తోంది
- నా పక్కన పైరవీకారులు ఎవరూ లేరు
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత






# పంచాయతీలకు మరో రూ.387 కోట్లు విడుదల

## ఫలించిన మంత్రి సీతక్క వినతి

గ్రామ పంచాయతీలకు 15వ ఆర్థిక సంఘం కింద రూ.387 కోట్లని కేంద్ర ప్రభుత్వం విడుదల చేసింది. మొదటి విడతగా ఇప్పటికే రూ. 259.36 కోట్లు విడుదలైన విషయం తెలిసిందే. తాజా విడతతో కలిపి మొత్తం నిధులు రూ. 646.36 కోట్లు విడుదలయ్యాయి. తెలంగాణకు 15వ ఆర్థిక సంఘం కింద సుమారు రూ. 3,000 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయి. గ్రామపంచాయతీ ఎన్నికలు పూర్తి చేసి, కేంద్రం కోరిన సమాచారాన్ని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ సమర్పించింది. ఇందుకు అనుగుణంగా విడతలవారీగా కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. ఇంకా సుమారు రూ. 2,400 కోట్లు విడుదల కావాల్సి ఉంది. గ్రామాల అభివృద్ధి కోసం పెండింగ్ నిధులను వెంటనే విడుదల చేయాలని కేంద్రానికి తెలంగాణ పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క విజ్ఞప్తి చేశారు.

# సింగరేణి సీఎండీగా బుద్ధప్రకాశ్ బాధ్యతలు



సింగరేణి సంస్థ చైర్మన్, ఎండీగా నియమితులైన సీనియర్ ఐఏఎస్ అధికారి డాక్టర్ జ్యోతి బుద్ధ ప్రకాష్ గురువారం హైదరాబాద్ సింగరేణి భవన్‌లో అధికారిక బాధ్యతలు స్వీకరించారు. 2002 బ్యాచ్ తెలంగాణ కేడర్‌కు చెందిన బుద్ధ ప్రకాష్ గతంలో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖకు ప్రభుత్వ కార్యదర్శిగా పనిచేశారు. రవాణా, భూమి రికార్డులు, సామాజిక సంక్షేమంలో విస్తృత అనుభవం ఆయనకు ఉంది. రిజిస్ట్రేషన్ అండ్ స్టాంపుల కమిషనర్ , ఇన్‌స్పెక్టర్ జనరల్, సర్వే సెటిల్మెంట్లు అండ్ ల్యాండ్ రికార్డ్స్ కమిషనర్, భూభారతి ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వహించారు.

# పారామెడికల్ కాలేజీ ఫీజు మదింపు

ర్రాష్ట్రంలోని పారా మెడికల్ కళాశాలల్లో చదివే దాదాపు 30 వేల మంది విద్యార్థుల ఫీజు స్ట్రక్చర్ వివరాలను ఈ-పాస్‌లో వెంటనే ఆప్లోడ్ చేయాలని రాష్ట్ర సాంఘిక సంక్షేహమా శాఖ మంత్రి అడ్లూరి లక్షణ్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలోని పారా మెడికల కళాశాలల్లో చదువుతున్న ఎస్.సి. ఎస్.టి, బీ.సి లకు చెందిన విద్యార్థులకు సంబందించిన ఫీజు స్ట్రక్చర్‌ను 2024 -25 నుండి ఈ-పాస్ లో పెట్టనందున దాదాపు 30 వేల మంది విద్యార్థులు స్కాలర్షిప్స్ కోల్పోయే ప్రమాదం ఉ ందని పారా మెడికల అసోసియేషన్ అధ్యక్షులు ఎం. శ్రీనివాస్, రావు, కార్యదర్శి మోహన్ రెడ్డి లు నేడు మంత్రి లక్షణ్ కుమార్‌కు విజ్ఞాపన పత్రాన్ని అందించారు. దీనిపై స్పందించిన మంత్రి ఈ విషయంలో వెంటనే తగు చర్యలు తీసుకోవాల్సిందిన సంబంధిత అధికారులను ఆదేశించారు.

# స్పోర్ట్స్ హ్యాకథాన్ పోస్టర్, లోగో ఆవిష్కరణ

## గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహిస్తున్నట్టు మంత్రి వెల్లడి

హైదరాబాద్‌లోని మినిస్టర్స్ క్వార్టర్స్‌లో స్పోర్ట్స్ హ్యాకథాన్‌కు పోస్టర్ / లోగోను మంత్రి వాకిటి శ్రీహరి, శాట్స్ చైర్మన్ శివసేనారెడ్డి, హ్యాకథాన్ నిర్వహకులు సందీప్ కుమార్ మక్తాలు ఆవిష్కరించారు. ప్రపంచంలోనే మొదటి, అతిపెద్ద స్టేడియం స్థాయి స్పోర్ట్స్ ఇన్నోవేషన్ లీగ్ అయిన స్పోర్ట్స్ హ్యాకథాన్ కార్యక్రమాన్ని హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించడం తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణమని రాష్ట్ర పశు సంవర్ధక, పాడిపరిశ్రమ, మత్స్య, క్రీడా, యువజన సర్వీసులు శాఖ మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు. స్పోర్ట్స్ హ్యాకథాన్ కేవలం ఒక పోటీ కార్యక్రమం మాత్రమే కాదని, ఇది క్రీడలు మరియు సాంకేతికతను సమన్వయం చేసే విశ్వస్థాయి ఉద్యమమని మంత్రి పేర్కొన్నారు. సంప్రదాయ హ్యాకథాన్‌లకు భిన్నంగా, ప్రొఫెషనల్ స్టేడియంలో నిర్వహించబడే ఈ కార్యక్రమంలో పాల్గొనే వారు ప్రత్యక్షంగా క్రీడల్లో పాల్గొని, ఆ అనుభవాన్ని ఆధారంగా చేసుకుని క్రీడలకు సంబంధించిన వాస్తవ సమస్యలకు సృజనాత్మక మరియు ఆచరణాత్మక పరిష్కారాలను రూపొందిస్తారని తెలిపారు. తెలంగాణలోని అన్ని 33 జిల్లాల నుండి యువత, క్రీడాకారులు, విద్యార్థులు, టెక్నాలజీ నిపుణులు మరియు స్టార్టప్‌లను ఒకే వేదికపైకి తీసుకురావడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని, సుమారు 10,000 మంది పాల్గొనేవారిని సమీకరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని మంత్రి వెల్లడించారు. అంతేకాకుండా, కొంతమంది అంతర్జాతీయ ప్రతినిధులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొననుండటం విశేషమన్నారు. ప్రపంచంలోనే మొదటి స్టేడియం స్థాయి స్పోర్ట్స్ హ్యాకథాన్ కావడంతో గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించే దిశగా కూడా ప్రయత్నాలు జరుగుతున్నాయని మంత్రి తెలిపారు. ఈ వినూత్న నమూనా ద్వారా తెలంగాణను క్రీడా ఆవిష్కరణల గ్లోబల్ కేంద్రంగా నిలబెట్టడం మా లక్ష్యమని స్పష్టం చేశారు.



# ఎయిర్‌పోర్టులకు అనుమతులివ్వండి

మొదటి పేజీ తరువాయి

స్థలం గుర్తించినందున, ఆబ్‌స్ట్రక్షన్ లిమిట్ సర్వే, ఫీజిబిలిటీ స్టడీలు త్వరగా నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. అంతర్గాం ఎయిర్‌పోర్ట్ కోసం ప్రత్యామ్నాయ స్థలం గుర్తించినట్లు తెలిపిన సీఎం.. వెంటనే అనుమతులు మంజూరు చేయాలని కేంద్రమంత్రిని కోరారు. ఆదిలాబాద్ ఎయిర్‌పోర్ట్ విషయంలో అదనంగా 249.82 ఎకరాల భూమి కేంద్ర ప్రభుత్వానికి సిద్ధంగా ఉందని సీఎం తెలియజేశారు. ఈ ఎయిర్‌పోర్ట్ నిర్మాణాన్ని ఒక సంవత్సరంలో పూర్తి చేసి, ఎయిర్‌బస్ సర్వీసులు ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. సిఎం వెంట ఎంపిలు కడియం కావ్య, మల్లు రవి తదితరులు ఉన్నారు.



## రాజ్‌నాథ్ సింగ్‌తో రేవంత్ భేటీ

మూసీ పునరుద్దరణలో భాగంగా హైదరాబాద్‌లో నిర్మించబోతున్న గాంధీ సరోవర్ ప్రాజెక్ట్‌కు హాజరు కావాలని కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను సిఎం రేవంత్ రెడ్డి కోరారు.అలాగే ఈ ప్రాజెక్టుకు అవసరమైన రక్షణ భూములను బదలాయించాలని వేడుకున్నారు. ఢిల్లీలో సీఎం రేవంత్‌రెడ్డి రెండో రోజు పర్యటన కొనసాగుతోంది. గురువారం ఉదయం దేశ రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. ఫిబ్రవరి చివరి వారంలో నిర్వహించే గాంధీ సరోవర్ ప్రాజెక్టు శంకుస్థాపన కార్యక్రమానికి హాజరు కావాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. ఈసా.. మూసీ నదుల సంగమ స్థలంలో కార్యక్రమం చేపడుతున్నట్లు రక్షణ మంత్రికి సీఎం వివరించారు. 1948 ఫిబ్రవరిలో మహాత్ముని చితభస్మాన్ని ఈసా.. మూసీ సంగమ స్థలిలో నిమజ్జనం చేశారని కేంద్ర మంత్రికి తెలిపారు. మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టులో భాగంగా గాంధీ సరోవర్ ప్రాజెక్టు చేపడుతున్నట్లు కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు వివరించారు. బాపూఘాట్‌ను ప్రపంచ స్థాయి విద్యా, సాంస్కృతిక, ఆధ్యాత్మిక, పర్యావరణ చిహ్నంగా నిలపనున్నట్లు కేంద్ర మంత్రికి వివరించారు.అంతకు ముందు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో భేటీ అయ్యారు. రాష్ట్ర రాజకీయాలు, పరిపాలన అంశాలపై పార్టీ పెద్దలతో చర్చించారు. దావోస్ పర్యటన, హార్వర్డ్ శిక్షణ, మున్సిపల్ ఎన్నికలకు సంబంధించిన విషయాలను వివరించారు. రేవంత్ రెడ్డి కొందరు కేంద్రమంత్రులను కలిసి రాష్ట్రానికి సంబంధించిన సమస్యలను వారి దష్టికి తీసుకెళ్తారని అధికార వర్గాలు తెలిపాయి. పార్లమెంటుకు వెళ్లి ఎంపీలను కలిసే అవకాశం ఉన్నట్లు వెల్లడించారు.

# కార్మిక చట్టాలకు నిరసనగా భారత్ బంద్

- తెలంగాణలో పలుచోట్ల ఆందోళనలు,
- సింగరేణిలో పూర్తిగా నిలిచిన పనులు
- ప్రభుత్వ, ప్రైవేటు సేవలకు అంతరాయం
- రవాణా రంగంలో కొంతమేర ప్రభావం

కేంద్ర ప్రభుత్వ కార్మిక, రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా దేశవ్యాప్తంగా పిలుపునిచ్చిన భారత్ బంద్ తెలంగాణలో ప్రభావం చూపింది. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో కార్మిక సంఘాలు, రైతు సంఘాల ప్రతినిధులు ఆందోళనలకు దిగడంతో సాధారణ జీవన విధానం కొంత మేర అంతరాయానికి గురైంది. సమ్మె ప్రభావంతో కొన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, విద్యాసంస్థల్లో హాజరు తగ్గింది. రవాణా రంగంలో కొంతమేర అంతరాయం ఏర్పడింది. పలు ప్రాంతాల్లో డ్రైవర్లు బస్సులు, ఆటోలు, కార్లను నిలిపివేసి బంద్‌కు మద్దతు ప్రకటించారు. రోడ్డుపై వాహనాలను ఆపడంతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కొన్ని చోట్ల ప్రజలు కాలినడకన లేదా ప్రత్యామ్నాయ మార్గాల్లో తమ గమ్యస్థానాలకు చేరుకున్నారు. సింగరేణి ప్రాంతంలో కాంట్రాక్ట్ కార్మికులు స్వచ్ఛందంగా సమ్మెలో పాల్గొనడంతో కొంతమేర పనులు నిలిచిపోయాయి. బ్యాంకింగ్, బీమా, రవాణా రంగాల్లో కూడా సేవలకు అంతరాయం ఏర్పడినట్లు సమాచారం. ఫిబ్రవరి 12న దేశవ్యాప్తంగా భారత్ బంద్‌కు కేంద్ర కార్మిక, రైతు సంఘాల ఐక్య వేదిక పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాలు కార్మికులు, రైతులకు అనుకూలంగా లేవని ఆరోపిస్తూ ఈ సమ్మె చేపట్టినట్లు సంఘాల నేతలు తెలిపారు. ఇప్పటికే జనవరి 9న వివిధ కార్మిక సంఘాలు ఐక్యంగా దేశవ్యాప్త సమ్మె నిర్వహించాలని ప్రకటించాయి. అయితే రాష్ట్రంలో ఎక్కువచోట్ల పరిస్థితి ప్రశాంతంగానే కొనసాగినట్లు పోలీసులు తెలిపారు.



ఎక్కడైనా అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టం చేశారు. సమ్మె నేపథ్యంలో ప్రజలు ముందస్తు జాగ్రత్తలు తీసుకుని ప్రయాణాలు ప్లాన్ చేసుకోవాలని అధికారులు సూచించారు.

## సింగరేణిలో కార్మిక సమ్మె ప్రభావం

దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా సింగరేణి రామగుండం ఏరియాలోని ఆర్జీ-3, ఆర్జీ-2, ఏపీఏ ప్రాంతాల్లో పనులు పూర్తిగా స్థంభించాయి. పర్మనెంట్, కాంట్రాక్ట్ కార్మికులు స్వచ్ఛందంగా సమ్మెలో పాల్గొనడంతో భూగర్భ, ఓపెన్ కాస్ట్ గనుల్లో ఉత్పత్తి నిలిచిపోయింది. సమ్మెలో బీఎంఎస్ మినహా మిగతా అన్ని కార్మిక సంఘాలు పాల్గొన్నాయి. ఉదయం నుంచే కార్మికులు విధులను బహిష్కరించి గనుల వద్ద ఆందోళనలు చేపట్టారు. గోదావరిఖని రెండో బొగ్గు గని ఎదుట జేఏసీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. నాలుగు లేబర్ కోడ్‌ల అమలుతో కార్మికుల హక్కులు దెబ్బతింటాయని, ఉద్యోగ భద్రత తగ్గిపోతుందని నాయకులు ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే భవిష్యత్తులో మరింత ఉధృతంగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. అలాగే గోదావరి పరివాహక ప్రాంతంలో ఉన్న సింగరేణి బ్లాక్‌లను ప్రైవేట్ సంస్థలకు కాకుండా సింగరేణి సంస్థకే కేటాయించాలని కార్మిక సంఘాల నేతలు డిమాండ్ చేశారు. సమ్మె ప్రభావంతో రామగుండం ఏరియాలో ఉత్పత్తి, రవాణా కార్యకలాపాలు పూర్తిగా నిలిచిపోయినట్లు సమాచారం. ప్రాంతంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు భద్రతా ఏర్పాట్లు చేశారు.

# పరిశ్రమలలో అగ్ని ప్రమాదాలపై అప్రమత్తం

## అధికార యంత్రాంగం పటిష్ట చర్యలు తీసుకోవాలి

## ముందు జాగ్రత్త చర్యలపై అధికారులతో సీఎస్ సమీక్ష

: భారీ పరిశ్రమలలో అగ్ని ప్రమాదాల నివారణకు, కార్మికుల భద్రతకు ప్రభుత్వ యంత్రాంగం పటిష్ట చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణరావు ఉన్నతాధికారులను ఆదేశించారు. అగ్ని ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన ముందు జాగ్రత్తలు, చర్యలపై స్పష్టమైన ఒక మాన్యువల్ ను సిద్ధం చేయాలని సీఎస్ ఆదేశించారు. గురువారం డాక్టర్ బిఆర్ అంబ్కేదర్ రాష్ట్ర సచివాలయంలో సిగాచి ఇండస్ట్రీస్‌లో జరిగిన దుర్ఘటనపై ఇప్పటి వరకు తీసుకున్న చర్యలను సంబంధిత అధికారులతో సీఎస్ సమీక్షించారు. ఈ ప్రమాదంలో మరణించిన కార్మికుల, బాధిత కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా చెల్లింపులు, కోర్టు కేసుల పురోగతిపై సంబంధిత విభాగాల ఉన్నతాధి కారులతో సీఎస్ సమీక్ష చేశారు. ఈసందర్భంగా సీఎస్ మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా భారీ, మధ్యతర, చిన్నతరహా పరిశ్రమలలో రాష్ట్రస్థాయి, జిల్లా స్థాయిలలో వివిధ విభాగాలు సమన్వయంతో తనిఖీలు నిర్వహించుకోవడానికి జాయింట్ ఇన్స్పెక్షన్ టీమ్స్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. పరిశ్రమలలో అగ్ని ప్రమాదాల నివారణకు రెగ్యులర్ మానిటరింగ్ ఉండే విధంగా అధికారులతో తనిఖీ నిర్వహించాలన్నారు. జిల్లా స్థాయిలో రెవెన్యూ, పోలీస్, పరిశ్రమలు, కార్మిక, వైద్య ఆరోగ్య, అగ్నిమాపక, కాలుష్య నియంత్రణ మండలి శాఖల అధికారులతో కూడిన తనిఖీ బృందాలను ఏర్పాటు చేయాలని అన్నారు. ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించి ఆ వివరాలను ఆన్‌లైన్‌లో పొందుపరిస్తే అన్ని విభాగాల అధికారులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడానికి అవకాశం ఉంటుందని సి.ఎస్ అన్నారు. పరిశ్రమలలో భద్రతా ప్రమాణాలు, భద్రతా ఆడిట్, అలాగే కార్మికుల భద్రతకు సంబంధించి శిక్షణా కార్యక్రమాలు చేపట్టాలని సి.ఎస్ సూచించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా



కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టం చేశారు. సమావేశంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు అరవింద్ కుమార్, సంజయ్ కుమార్, దాన కిషోర్, ఫైర్ సర్వీస్స్ డైరెక్టర్ జనరల్ విక్రమ్ సింగ్ మాన్, సంగారెడ్డి కలెక్టర్ ప్రవీణ్య, ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ కమిషనర్ శశాంక, కాలుష్య నియంత్రణ మండలి మెంబర్ సెక్రటరీ రవి, ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

# గర్భిణీ మహిళ రక్షణకు చర్యలు

## మానవ హక్కుల కమిషన్ ఆదేశం

: లంగాణ మానవ హక్కుల కమిషన్ చైర్మన్ జస్టిస్ షమీమ్ అక్తర్ అధ్యక్షతన గురువారం మహేష్ ఫిర్యాదును పరిశీలించింది. యాదగిరిగుట్ట ఆలయంలో భాగ్యతో లవ్ మ్యారేజ్ చేసుకున్న అనంతరం, ఆ వివాహానికి వ్యతిరేకంగా ఉన్న ఆమె తండ్రి మరియు బావ కలిసి కల్వకుర్తి సమీపంలోని ఆసుపత్రిలో ఆమె నాలుగు నెలల గర్భాన్ని బలవంతంగా తొలగించేందుకు ప్రయత్నించారని, ఈ తీవ్ర ఒత్తిడి కారణంగా ఒక దశలో ఆమె ఆత్మహత్యకు కూడా ప్రయత్నించిందని, అలాగే పోలీసుల వైపు నుంచి ఎఫ్ఐఆర్ నమోదు చేయకపోవడం ద్వారా నిర్లక్ష్యం జరిగిందని పేర్కొన్న ఆరోపణలను కమిషన్ తీవ్రంగా పరిగణించింది. మహిళ స్వేచ్ఛా, స్వచ్ఛంద సమ్మతి లేకుండా గర్భస్రావం చేయడం చట్టపరంగా తీవ్రమైన నేరమని పేర్కొన్న హక్కుల కమిషన్. కల్వకుర్తి సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్, వంగూరు పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌వోలను తక్షణమే ఫిర్యాదుపై స్పందించి చట్టప్రకారం అవసరమైన చర్యలు చేపట్టాలని, నాగర్‌కర్నూల్ జిల్లా ఎస్పీ పర్యవేక్షణలో వ్యవహారాన్ని పర్యవేక్షించాలని ఆదేశిస్తూ, ఈ విషయంపై 26.02.2026 నాటికి సమగ్ర నివేదిక సమర్పించాలని మరియు అత్యవసరంగా సంబంధిత అధికారులకు ఉత్తర్వులు తెలియజేయాలని ఆదేశించింది. ఇదిలావుంటే తెలుగు దినపత్రికలో 'అల్లరి చేస్తున్నాడని కన్నుపోయేలా దాడి? బాలుడిపై అంగన్వాడీ టీచర్ దాష్టీకం' అనే శీర్షికతో ప్రచురితమైన వార్తా నివేదికను సుమోటోగా కేసు నమోదుచేశారు. ఈ అంశం పై వివరణాత్మక నివేదికను సమర్పించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ వారిని ఆదేశించారు.

# సమన్వయంతో మహా శివరాత్రి జాతర విజయవంతం చేయాలి

**- పకడ్బందీగా తుది ఏర్పాట్లు పూర్తి చేయాలి**
**- ఇంచార్జి కలెక్టర్, మహా శివరాత్రి జాతర కమిటీ చైర్ పర్సన్ గరిమ అగ్రవాల్**
**- వివిధ శాఖల అధికారులతో టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష**



**రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి - 12 ప్రజా దివాస్** మహా శివరాత్రి జాతరను అన్ని శాఖల అధికారులు సమన్వయంతో విధులు నిర్వర్తించి.. విజయవంతం చేయాలని ఇంచార్జి కలెక్టర్, మహా శివరాత్రి జాతర కమిటీ చైర్ పర్సన్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఈ నెల 14, 15, 16 తేదీల్లో మహా శివరాత్రి జాతర సందర్భంగా అన్ని శాఖల అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి ఇంచార్జి కలెక్టర్, మహా శివరాత్రి జాతర కమిటీ చైర్ పర్సన్ గరిమ అగ్రవాల్ గురువారం టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. భీమేశ్వర ఆలయంలో మహా శివరాత్రి జాతర సందర్భంగా భక్తులు స్వామి వారి దర్శనాన్ని సౌకర్యంగా చేసుకునేలా తుది దశ ఏర్పాట్లు ముమ్మరంగా చేయాలని ఆదేశించారు. భక్తుల రద్దీకి అనుగుణంగా బస్ లు సిద్ధం చేయాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు. జడ్పీ డిప్యూటీ సీఈఓ, వేములవాడ మున్సిపల్ కమిషనర్, జిల్లా పంచాయతీ అధికారి సంయుక్తంగా ఆలయ పరిసరాలు, పార్కింగ్ స్థలాలు, క్యూ లైన్లు ఇతర చోట్ల మూడు షిఫ్టులో సిబ్బంది ఉండేలా చూడాలని ఆదేశించారు. జాతరకు ముందు నుంచి తరువాత మూడు రోజుల వరకు పారిశుధ్య సేవలు అందించాలని సూచించారు. జిల్లా సంక్షేమ శాఖ అధికారి ఆధ్వర్యంలో బస్సు స్టాండ్, పార్కింగ్ స్థలాలు, ఇతర చోట్ల పూర్తి వివరాలతో హెల్ప్ డెస్క్ లు సిబ్బంది అందుబాటులో పెట్టాలని, ప్రతి చోట అన్ని వివరాలతో కూడిన సైన్ బోర్డులు పెట్టించాలని తెలిపారు. ఆలయంలోని క్యూల వద్ద, పార్కింగ్ స్థలాల వద్ద, బస్సు స్టాండ్లలో తాగు నీటి సౌకర్యం కల్పించాలని అధికారులను ఆదేశించారు. సెస్ అధికారులు భీమేశ్వర ఆలయం, బద్ది పోచమ్మ ఆలయం, ఇతర చోట్ల 24 గంటల పాటు విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని, ప్రత్యామ్నాయంగా ఏర్పాట్లు కూడా చేసుకోవాలని, అధికారులు, సిబ్బంది ఉండాలని తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖా ఆధ్వర్యంలో భీమన్న ఆలయం, ప్రసాదం కౌంటర్, పార్కింగ్ స్థలాలు ఇతర చోట్ల వైద్యులు, సిబ్బంది, అంబులెన్స్ లతో సిద్దంగా ఉండాలని వైద్యులు, సిబ్బంది అప్రమత్తంగా, అందుబాటులో ఉండాలని ఆదేశించారు. అగ్ని మాపక శాఖా అధికారులు ప్రధాన ఆలయాల్లో ఫైర్ సేఫ్టీ పరికరాలు చెక్ చేయాలని, వారి సిబ్బంది గుడి ఆవరణలో జాతర సమయంలో సిద్దంగా ఉండాలని సూచించారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు భక్తులకు అందించే ప్రసాదం, ఇతర ఆహార పదార్థాలను పరిశీలించాలని ఆదేశించారు. క్యూ లైన్లు, వీఐపీలు, కళ్యాణ కట్ట, ఇతర చోట్ల రద్దీ నియంత్రణ, దర్శనం పూర్తి చేసేందుకు జిల్లా స్థాయి అధికారులను నియమించామని, వారు ఆయా ఏర్పాట్లను పర్యవేక్షించాలని తెలిపారు. కోడెల నిర్వహణ, సంరక్షణ జిల్లా పశు సంవర్ధక శాఖ, ఆలయ అధికారులు సమన్వయంతో చూసుకోవాలని ఆదేశించారు. జాతర ఆవరణలో ప్లాస్టిక్ వస్తువులు వినియోగించకుండా చూడాలని సూచించారు. వృద్ధులు,దివ్యాంగులకు సహాయం కోసం వీల్ చైర్లు వాలంటీరను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జాతర విధులకు హాజరయ్యే అధికారులు, సిబ్బందికి కావాల్సిన గదులు, ఆహారం, ఇతర సదుపాయాలు వేములవాడ ఆర్డీఓ, ఆలయ అధికారులు చూసుకోవాలని సూచించారు. అన్ని శాఖల జిల్లా అధికారులు సమన్వయంతో విధులు నిర్వర్తించాలని, జాతరకు వచ్చే భక్తులకు ఎక్కడా దర్శనం, వసతులలో ఇబ్బందులు రాకుండా చూడాలని స్పష్టం చేసారు. మీడియా సెంటర్ ఏర్పాటు చేయాలని, వీఐపీ, వీవీఐపీల దర్శనానికి అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. టెలీ కాన్ఫరెన్స్ లో ఎస్పీ మహేష్ బి గితే, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, ఆలయ ఈఓ రమాదేవి తదితరులు ఉన్నారు.

# రేపటి మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ కు పకడ్బందీ ఏర్పాట్లు

**- ఉదయం 08.00 గంటలకు కౌంటింగ్ ప్రారంభం**
**- ముందుగా పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు**
**- ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్**
**- సిరిసిల్ల, వేములవాడలోని సినారె కళామందిరంలో కౌంటింగ్ ఏర్పాట్ల పరిశీలన**



**రాజన్న సిరిసిల్ల/వేములవాడ, ఫిబ్రవరి 12 ప్రజా దివాస్** సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ కోసం పకడ్బందీ ఏర్పాట్లు చేశామని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ తెలిపారు. సిరిసిల్ల సినారె కళామందిరంలో మాక్ కౌంటింగ్ ప్రక్రియ శుక్రవారం చేయగా, ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్, జిల్లా మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి తో కలిసి పరిశీలించారు. వేములవాడ సినారె కళామందిరంలో మాక్ కౌంటింగ్ ప్రక్రియను ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ పరిధిలో సినారె కళామందిరాల్లో కౌంటింగ్ కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని వెల్లడించారు. బ్యాలెట్ బాక్సులను స్ట్రాంగ్ రూంలలో భద్రపరిచామని, ఇప్పటికే ఎస్పీ మహేష్ బి గితే తో కలిసి ఏర్పాట్లు పరిశీలించామని వివరించారు. శుక్రవారం ఉదయం 08.00 గంటల నుంచి కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభం అవుతుందని తెలిపారు. ముందుగా పోస్టల్ బ్యాలెట్ ఓట్లు లెక్కిస్తారని వివరించారు. ఒక్కో వార్డుకు ఒక టేబుల్ చొప్పున ఏర్పాటు చేశామని తెలిపారు. ఒక్కో టేబుల్ వద్ద కౌంటింగ్ సూపర్వైజర్, ఇద్దరు అసిస్టెంట్లు, మూడు టేబుల్ లకు కలిపి ఒక ఆర్ఓ, ఏఆర్ఓ ఉంటారని వెల్లడించారు. సిరిసిల్లలో మొత్తం 39 మంది కౌంటింగ్ సూపర్వైజర్లు, 78 మంది కౌంటింగ్ అసిస్టెంట్లను నియమించామని తెలిపారు. ఎన్నికల సంఘం నిబంధనల మేరకు మొత్తం ప్రక్రియ పూర్తి చేస్తామని వివరించారు. వేములవాడ లో మొత్తం 28 మంది కౌంటింగ్ సూపర్వైజర్లు, 56 మంది కౌంటింగ్ అసిస్టెంట్లను నియమించామని తెలిపారు. అధికారులు, సిబ్బందికి ఇప్పటికే శిక్షణ పూర్తి చేశామని తెలిపారు. ఈ ప్రక్రియ పర్యవేక్షణకు గెజిటెడ్ అధికారులను నియమించామని పేర్కొన్నారు. పరిశీలనలో ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, సంపత్ కుమార్, ఎన్నికల విభాగం అధికారులు శ్రీనివాసాచారి, మీర్జా ఫసహత్ అలీ బేగ్, అన్సార్ పాల్గొన్నారు.

# మహాశివరాత్రి జాతర సందర్భంగా పకడ్బందీ భద్రతా ఏర్పాట్లు


**- జాతర విజయవంతానికి అధికారులంతా సమన్వయంతో పని చేయాలి.**
**-జాతర సందర్భంగా వచ్చే భక్తుల రద్దీ దృష్ట్యా ట్రాఫిక్ నియంత్రణ,పార్కింగ్ ప్రదేశాలపై ప్రత్యేక దృష్టి సారించాలి.**
**- జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఐపీఎస్.,**



– **రాజన్న సిరిసిల్ల జిల్లా ఫిబ్రవరి 12 ప్రజా దివాస్** మహాశివరాత్రి జాతర సందర్భంగా భద్రతా ఏర్పాట్లపై జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. భీమేశ్వర ఆలయంలో మహా శివరాత్రి జాతర సందర్భంగా స్వామి వారి దర్శనానికి వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చే భక్తులకు స్వామి వారి దర్శనం సులభంగా, ప్రశాంతంగా జరిగేలా అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ.. ఈనెల 14, 15, 16 తేదీల్లో జరుగు మహా శివరాత్రి జాతరను విజయవంతం చేయడానికి గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ముందస్తు ప్రణాళికలతో చర్యలు తీసుకోవాలని సూచించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా భీమేశ్వర ఆలయంతో పాటు, బడిపోచమ్మ ఆలయం,నాంపెల్లి ఆలయం,అగ్రహారం ఆలయల వద్ద భద్రత ఏర్పాట్లు కట్టుదిట్టంగా ఉండాలని తెలిపారు. జాతరకు భారీగా తరలి వచ్చే భక్తులను దృష్టిలో ఉంచుకుని ట్రాఫిక్ నియంత్రణ,పార్కింగ్ ఏర్పాట్లు, క్యూలైన్ల నిర్వహణ, సీసీ కెమెరాల పర్యవేక్షణ, డ్రోన్ నిఘా వంటి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మహిళల భద్రత కోసం ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయడంతో పాటు,తప్పిపోయిన వారికోసం సహాయక కేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. జాతర ప్రాంగణంలో అనుమానాస్పద వ్యక్తులు,వస్తువులపై నిఘా పెంచాలని, ప్రజలకు సూచనలు చేస్తూ లౌడ్స్పీకర్ల ద్వారా అవగాహన కల్పించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అత్యవసర పరిస్థితుల కోసం ఫైర్, మెడికల్, రెవెన్యూ శాఖలతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. జాతర బందోబస్తు విధుల నిమిత్తం ఇతర ప్రాంతాల నుండి వచ్చే పోలీస్ అధికారు లు, సిబ్బందికి తగిన వసతి సౌకర్యాలు కల్పించేలా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. విధులు నిర్వర్తించే సిబ్బందికి విశ్రాంతి తీసుకునేందుకు అనుకూలమైన వసతి గృహాలు, తాగునీరు,పారిశుధ్య సౌకర్యాలు,భోజన ఏర్పాట్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జాతర సమయంలో పోలీస్ అధికారులు,సిబ్బంది సమన్వయంతో పనిచేసి భక్తులకు సురక్షిత, సౌకర్యవంతమైన వాతావరణంలో దర్శనం కల్పించడమే ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈసమావేశంలో వేములవాడ ఏఎస్పీ రుత్విక్ సాయి, అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ నాగేంద్రచారి, ఇన్స్పెక్టర్ లు వీరప్రసాద్,కృష్ణ, మొగిలి, శ్రీనివాస్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, మధుకర్, రవి, నాగేశ్వరరావు, ఆర్.ఐ లు మధుకర్, యాదగిరి, రమేష్, ఎస్.ఐ లు, ఆర్.ఎస్.ఐ లు పాల్గొన్నారు.

# కౌంటింగ్ అధికారులు, సిబ్బంది ర్యాండమైజేషన్ పూర్తి

**ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్**



**రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి - 12 ప్రజా దివాస్** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ నేతృత్వంలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో కౌంటింగ్ అధికారులు, సిబ్బంది ర్యాండమైజెషన్ ప్రక్రియ గురువారం పూర్తి చేశారు. జిల్లా మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి తో కలిసి ప్రక్రియను ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ పూర్తి చేశారు. కార్యక్రమంలో డీఈఓ జగన్ మోహన్ రెడ్డి, కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రవీణ్, ఈడీఎం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**రాజన్న సిరిసిల్ల జిల్లా రాజకీయంగా హాట్ టాపిక్‌గా మారింది. మున్సిపాలిటీ ఎన్నికల ఫలితాలపై ఉత్కంఠ పెరుగుతున్న వేళ కౌంటింగ్‌కు అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు పూర్తి చేశారు.**





**రాజన్న సిరిసిల్ల జిల్లా ఫిబ్రవరి 12 ప్రజా దివస్** సినారె కళామందిరంలో ఏర్పాటుచేసిన లెక్కింపు ప్రక్రియ ఏర్పాట్లను ప్రత్యక్షంగా పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్. యాంకర్: సిరిసిల్ల పట్టణంలోని సినారె కళామందిరంలో మొత్తం 39 వార్డుల ఓట్ల లెక్కింపునకు ప్రత్యేకంగా 39 టేబుళ్లు ఏర్పాటు చేయగా... ప్రతి టేబుల్ వద్ద ముగ్గురు సిబ్బందిని నియమించారు. అన్ని వార్డుల కౌంటింగ్ ఒకేసారి ప్రారంభమవుతుందని అధికారులు తెలిపారు. దీంతో ఫలితాలు త్వరితగతిన వెలువడే అవకాశం కనిపిస్తోంది. ఇక భద్రత విషయానికి వస్తే సినారె కళామందిరంలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్ వద్ద పోలీసులు కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా నిఘా పెంచారు. సిరిసిల్ల మున్సిపల్ ఫలితాలపై ప్రజల్లో ఉత్కంఠ నెలకొనగా రాజకీయ పార్టీల దృష్టి ఇప్పుడు కౌంటింగ్ హాల్ పై కేంద్రీకృతమైంది. ఫలితాలు ఏ దిశగా వెళ్తాయో తెలియాలంటే మరికొద్ది గంటలు వేచి చూడాల్సిందే.

## మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపుకు 250 మంది పోలీసులతో పటిష్ట బందోబస్తు

**- ఓట్ల లెక్కింపు సందర్భంగా 163 (144 సెక్షన్ అమలు),విజయోత్సవ ర్యాలీలు పూర్తిగా నిషేధ**



**రాజన్న సిరిసిల్ల జిల్లా ఫిబ్రవరి 12 ప్రజా దివాస్**
నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు. మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంగా సిరిసిల్ల, వేములవాడలలో ఏర్పాటు చేసిన కౌటింగ్ కేంద్రాల వద్ద 250 మంది పోలీస్ లతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు. మున్సిపల్ ఓట్ల లెక్కింపు సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పటిష్ట భద్రత నిర్వహిస్తున్నామని,ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా163 దీచీూా (144 సెక్షన్ అమలు) అమలు చేస్తున్నామన్నారు. ఎన్నికలు ముగిసే వరకు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (వీజజ) అమలులో ఉందని ఎన్నికల ఫలితాలు ప్రకటించిన అనంతరం,గెలిచిన అభ్యర్థులు లేదా వారి అనుచరులు విజయోత్సవ ర్యాలీలు,సభలు,బైక్ ర్యాలీలు నిర్వహించడం, డీజే కార్యక్రమాలు ఏర్పాటు చేయడం, టపాకాయలు కాల్చడం, భారీగా గుంపులు, గుంపులుగా గుమి కూడటం, ఫంక్షన్ హాల్స్‌లో సమావేశాలు ఏర్పాటు చేయడం పూర్తిగా నిషేధం అన్నారు. ఎన్నికల నియమావళి అమల్లో ఉన్నందున ఆంక్షలను ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పాటించాలని,ఎన్నికల నియమాలను అతిక్రమిస్తే చట్టపరమైన తీసుకుంటాని జిల్లా ఎస్పీ తెలిపారు.

# ఈనెల13న యధావిధిగా రవాణా శాఖ సేవలు

### వాహనదారులు గమనించాలని విజ్ఞప్తి

### జిల్లా రవాణా శాఖ అధికారి ధర్మపురి జగదీష్



**ఖమ్మం ప్రతినిధి ఫిబ్రవరి 12 ప్రజా దివాస్** ఖమ్మం జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో అన్ని సేవలు అందుబాటులో ఉంటాయని జిల్లా రవాణాశాఖ అధికారి ధర్మపురి జగదీష్ గురువారం స్పష్టం చేశారు. ఈ నెల13 తారీకు నుండి యధావిధిగా ఖమ్మం, సత్తుపల్లి, వైరా ఆర్టిఏ కార్యాలయంలో సేవలు అందుబాటులో ఉంటాయి, ఖమ్మం జిల్లా రవాణా శాఖ అధికారి ధర్మపురి జగదీష్, దరఖాస్తుదారులు కార్యాల యంలో స్లాట్ బుక్‌బుక్ చేసుకోవచ్చని, వినియో గదారులు, ఈ విషయాలను గమనించి సహకరించవలసిం దిగా , ఖమ్మం జిల్లా రవాణా శాఖ అధికారి ధర్మపురి జగదీష్ కోరారు.

## కల్లూరు మున్సిపల్ ఓట్ల లెక్కింపు సందర్భంగా పటిష్టమైన చర్యలు : కల్లూరు ఏసీపీ



**ఖమ్మం ప్రతినిధి ఫిబ్రవరి 12 ప్రజా దివాస్** కల్లూరు మున్సిపల్ ఎన్నికల లెక్కింపు ప్రశాంతంగా పారదర్శకంగా ఉండేలా గట్టి భద్రతా ఏర్పాట్లు చేసినట్లు కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్ అన్నారు. కౌంటింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద 24ఐ7 పోలీసు నిఘాతో మూడు అంచెల భద్రతా వ్యవస్థ అమలులో ఉందన్నారు. కౌంటింగ్ హాళ్లలోకి మొబైల్ ఫోన్లు, పెన్నులు, ఇంక్, ఎలక్ట్రానిక్ పరికరాలు, బ్యాగులు, ఇతర అనధికార వస్తువులు నిషేధించ బడ్డాయని, ఐడి కార్డులు కలిగిన ఎన్నికల సిబ్బంది, ఆమోదించ బడిన కౌంటింగ్ ఏజెంట్లకు మాత్రమే ప్రవేశం ఉంటుందన్నారు. ట్రాఫిక్ మళ్లింపులు, ప్రత్యేక పార్కింగ్ ఏర్పాట్లు చేయబడ్డా యని తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్నందున, కౌంటింగ్ కేంద్రాల దగ్గర సమావేశాలు, నినాదాలు, ఆటంకాలకు అనుమతించబడదని అన్నారు. ఉల్లంఘనలపై కఠినమైన చర్యలు తీసుకుంటామన్నారు.

# క్షయ రహిత సమాజం కోసం కృషి చేయాలి

### - సర్పంచ్ కుక్కల కరుణ నాగరాజు

### - యాతవాకిళ్ల లో క్షయ నిర్ధారణ శిబిరం ప్రారంభం



**హుజూర్ నగర్: ఫిబ్రవరి 12 ప్రజా దివాస్** సూర్యా పేట జిల్లా మఠంపల్లి మండల పరిధిలో యాతవాకిళ్ల గ్రామంలో గురువారం క్షయవ్యాధి నిర్ధారణ శిబిరాన్ని మెడికల్ ఆఫీసర్ డా. అనిల్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కుక్కల కరుణ నాగరాజు పాల్గొ న్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్షయ నిర్ధారణ పరీక్షలు ఇంకెవ రైనా చేయించుకొని వారు ఉన్నట్లయితే, ఈ క్రింది లక్షణాలు కలిగిన వారు ఎవరైనా, ఎవరికైనా వారం పైబడిన ఎడతెరిపి లేని దగ్గు జ్వరం శరీర బరువు లో మూడో వంతు తగ్గిపోవడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే దగ్గరలోని ఆరోగ్య కేంద్రానికి వెళ్లి తెమడ పరీక్ష చేయించుకోవాలని అన్నారు. వ్యాధి నిర్ధారణ అయినవారికి వ్యాధి తగ్గే వరకు ఉచిత మందులు సరఫరా చేస్తారని తెలిపారు. క్షయ రహిత సమాజం కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి నరేష్ , ఉప సర్పంచ్ బొమ్మకంటి బాలనాగయ్య , హెచ్ ఈ ఓ ప్రభాకర్, యం.ఎల్ .హెచ్ పి.డాక్టర్ కళ్యాణి, ల్యాబ్ టెక్నీషియన్ రమేష్ , ఏఎన్ఎంలు చంద్రకళ,రజిని మరియు ఆశా కార్యకర్తలు వినోద, రజిత, రజిని, సరోజ, సావిత్రి, విజయ, సునీత తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలి

### - వ్య. కా. సం. నేత ధనుంజయ నాయుడు డిమాండ్




**హుజూర్ నగర్: ఫిబ్రవరి 12 ప్రజా దివాస్** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని కార్మిక వ్యతిరేక విధానాలను విడనాడాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు విజ్ఞప్తి.గురువారం సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల లో సార్వత్రిక సమ్మెలో పాల్గొన్న ఆయన వివిధ రంగాల కార్మికుల సమావేశంలో మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల పోరాటాల ద్వారా కార్మికుల సంక్షేమం కోసం సాటించుకున్న చట్టాలను బలహీన పరుస్తూ కార్మికుల హక్కులు మరియు ప్రయోజనాలను దెబ్బతీసే విధంగా ఈ లేబర్ కోడ్ లను తీసుకువచ్చిందని ఆయన అన్నారు.పరిశ్రమలలో పనిచేసే కార్మికులకు కనీస వేతనాలు అమలు కావడం లేదని ఎనిమిది గంటల పని చేయాలని నిబంధన ఉన్నప్పటికీ 10 నుంచి 12 గంటలు పని చేయించుకుం టూ కార్మికులతో వెట్టి చాకిరి చేయిస్తున్న యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వ యొక్క ఉద్యోగ కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలపై జరుగుతున్న ఈ సమ్మెకు ప్రతి ఒక్కరు మద్దతునివ్వాలని ఆయన ప్రజలను కార్మికులను కోరారు కేవలం పెద్ద కార్పొరేట్ సంస్థలకు లబ్ధి చేకూర్చే విధానాలకు వ్యతిరేకంగా జరుగుతున్నదే ఈ పోరాటంఅని దేశంలో లక్షలాదిమందికి ఉపాధి కల్పించిన ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించడం కీలక రంగాల్లో కార్పొరేట్ ఆధిపత్యాన్ని పెంచే విధానాలకు వ్యతిరేకంగా నిరంతరం పోరాటం కొనసాగిస్తామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శికొమర్రాజు వెంకట్, ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్షుడు పరికె భరత్ ,సిపిఐ నాయకులు బత్తిని శ్రీనివాస్ ,ఆటో యూనియన్ నాయకులు కామ్లెకార్ శ్రీనివాస్ ,చిరు వ్యాపారుల సంఘం నాయకులు కాపర్తి యాదగిరి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు చింతమళ్ళ సైదులు, భవన నిర్మాణ కార్మికులు షేక్ బాజీ ,మేస్త్రి కార్మికుల సత్యం, మెలుసు రమేష్ ,ఎస్ కే నజీర్, వనమళ్ళ సైదులు పాల్గొన్నారు.

## 4లేబర్ కోడ్ ల రద్దె కార్మికుల ప్రధాన లక్ష్యం: శీతల రోషపతి




**హుజూర్ నగర్: ఫిబ్రవరి 12 ప్రజా దివాస్** భారతదేశంలో 30 కోట్లకు పైగా శ్రామికులు పాల్గొంటున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె వేతనాల కోసమే కాకుండా దేశాన్ని రక్షించేందుకు జరుగుతున్న పోరాటమని టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి తెలిపారు.హుజూర్ నగర్ పరిశ్రమ ప్రాంతంలో నిర్వహించిన సమ్మె కార్యక్రమంలో ఉపాధి హామీ పథకం కార్మికుల ు, రైస్ మిల్ కార్మికులు, వివిధ రంగాల కార్మికులు పాల్గొన్నారు. సమ్మెలో పాల్గొన్న కార్మికులను ఉద్దేశించి రోషపతి మాట్లాడుతూ నాలుగు లేబర్ కోడ్ లను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పూర్తి స్థాయిలో అమలు చేయాలని కోరారు.కార్మికుల సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.లేబర్ కోడ్లపై ఆందోళనఅనేక దశాబ్దాల పోరాటంతో సాధించిన 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్లుగా మార్చి పెట్టుబడిదారులకు అనుకూలంగా తీర్చిదిద్దారని ఆరోపించారు.గతంలో సాధించుకున్న 8 గంటల పని విధానాన్ని 12 గంటలకు పెంచే ప్రయత్నం జరుగుతోందని,కార్మికులకు దక్కాల్సిన హక్కులు హరించబడుతున్నాయని, ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలు అమలు చేస్తోందని విమర్శించారు.విస్తృత స్థాయి పాల్గొనడందేశవ్యాప్తంగా రైతులు, కార్మికులు, స్కీమ్ వర్కర్లు, మున్సిపాలిటీ సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు, పరిశ్రమ ప్రాంతాల కార్మికులు, సిమెంట్ పరిశ్రమ, బ్యాంకు ఉద్యోగులు తదితర అనేక రంగాల వారు ఈ సమ్మెలో పాల్గొంటున్నారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో టిఎన్టిసి నాయకు లు విండిపోయిన వెంకన్న యాదవ్, చిత్తూరు నాగమ్మ, స్వరూప, మంగమ్మ,

# బంగారు పళ్ళెంలో గెలుపునిస్తాం..

**పోలింగ్ మేనేజ్మెంట్ మాదే!".**
**లీకైన ఆడియోలో ఉద్యోగ సంఘాల నేతల బేరసారాలు!**
**రాజ్యాంగం సాక్షిగా.. రహస్య మంతనాలు!**
**మంత్రి పొంగులేటితో ఉద్యోగుల 'పొలిటికల్' కాన్ఫరెన్స్ పై కలెక్టర్ కు ఫిర్యాదు.**
**వార్డుల వారీగా ఉద్యోగుల చిట్టా విప్పిన నేతలు**
**ప్రజాస్వామ్యానికి పాతర వేస్తున్న వైనంపై భగ్గుమన్న బీజేపీ**
**మీరు మా వెనుక ఉంటే చాలు.. 100% పోలింగ్ వేయిస్తాం" - ఎన్నికల కోడ్ కు తూట్లు పొడిచిన ఉద్యోగులు**
**ప్రభుత్వ ఉద్యోగులా? పార్టీ ఏజెంట్లా?**
**ఆడియో సాక్ష్యంతో కలెక్టరేట్ మెట్లెక్కిన బీజేపీ నేతలు**




**ఖమ్మం ప్రతినిధి ఫిబ్రవరి 12 ప్రజా దివాస్** అధికార కాంగ్రెస్ పార్టీ విజయం కోసం ప్రభుత్వ ఉద్యోగులు ఏకంగా ఎన్నికల క్షేత్రంలోకి దిగి పావులు కదుపుతున్నారన్న ఆరోపణలకు బలం చేకూర్చేలా బయటకు వచ్చిన ఆడియో సంభాషణ జిల్లాలో పెను దుమారం రేపుతోంది. సాక్షాత్తు రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , టీఎన్జీవో , టీజీవోస్ ఉద్యోగ సంఘాల ముఖ్య నాయకులతో జరిపిన రహస్య టెలికాన్ఫరెన్స్ వ్యవహారంపై భారతీయ జనతా పార్టీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ మేరకు గురువారం నాడు బీజేపీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు, రాష్ట్ర కోశాధికారి దేవకీ వాసుదేవరావు నేతృత్వంలో పార్టీ బృందం జిల్లా కలెక్టర్ ను కలిసి, ఆడియో సాక్ష్యాలతో సహా ఫిర్యాదు చేసింది.లీకైన ఈ ఆడియో క్లిప్ లలో ఉద్యోగ సంఘాల నేతల గొంతులో ప్రభుత్వ ఉద్యోగికి ఉండాల్సిన తటస్థ వైఖరి కన్నా, ఒక రాజకీయ కార్యకర్తకు ఉండే ఆవేశం స్పష్టంగా వినిపిస్తోందని బీజేపీ నేతలు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా ఒక ఉద్యోగ సంఘ నేత మంత్రి తో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని బంగారు పళ్ళెంలో పెట్టి గెలిపిస్తామని, మంత్రి ఇచ్చిన హామీని తాము మర్చిపోలేదని వ్యాఖ్యానించడం గమనార్హం. ఇది కేవలం మద్దతు తెలపడం మాత్రమే కాదని, స్పష్టమైన రాజకీయ ఒప్పందం లాగా ఉందన్న విమర్శలు వెల్లువెత్తుతు న్నాయి. అంతేకాకుండా మరొక నేత ఏకంగా వార్డుల వారీగా ఉద్యోగుల గణాంకాలను చదివి వినిపించడం విస్మయానికి గురిచేస్తోంది. రెండవ వార్డులో 252 మంది, ఆరవ వార్డులో 402 మంది అంటూ క్షుణ్ణంగా లెక్కలు చెబుతూ, ప్రభుత్వ రికార్డుల్లో ఉండాల్సిన ఉద్యోగుల వ్యక్తిగత డేటాను రాజకీయ ప్రయోజనాల కోసం వాడటంపై సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతోంది. గత అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో మాదిరిగానే ఇప్పుడు కూడా పోలింగ్ బూత్ లకు అందరినీ తరలించి పోలింగ్ మేనేజ్మెంట్ బాధ్యతను తామే భుజాన వేసుకుంటామని ఉద్యోగ సంఘాల నేతలు మంత్రికి హామీ ఇవ్వడం ఆడియోలో స్పష్టంగా రికార్డ్ అయ్యింది. ఎన్నికల విధుల్లో నిష్పక్షపాతంగా ఉండాల్సిన ఉద్యోగులే ఇలా మాట్లాడటం ఎన్నికల కమిషన్ నిబంధనలను నేరుగా ఉల్లం ఘించడమేనని బీజేపీ నేతలు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. దీనికి ప్రతి స్పందనగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఉద్యోగులను వారించకపోగా, బాధ్యత తీసుకుని గెలిపించుకురండని, రేపు పొద్దున ఏ అవసరం వచ్చినా అన్నగా తానుంటానని వారికి అభయహస్తం ఇవ్వడం ప్రలోభపెట్టే చర్య కిందకే వస్తుందని బీజేపీ మండిపడింది.కలెక్టరేట్ వద్ద మీడియాతో మాట్లాడిన రాష్ట్ర కోశాధికారి దేవకీ వాసుదేవరావు, బీజేపీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావులు , రాజ్యాంగ బద్ధమైన పదవుల్లో ఉన్నవారు ఇలా దిగజారి వ్యవహరించడం సిగ్గుచేటని ధ్వజమెత్తారు. ఆడియోలో మాట్లాడిన జయపాల్, వేలాద్రి, శోభన్ బాబు తదితర ఉద్యోగ సంఘ నేతలను తక్షణమే సర్వీస్ నుండి సస్పెండ్ చేయాలని, మంత్రి పొంగులేటిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను నమ్ముకోవడం మానేసి ఉద్యోగుల ఓట్లను దొంగిలించి గెలవాలని చూస్తోందని ఎద్దేవా చేశారు. ఒకపక్క ఫోన్ ట్యాపింగ్ లపై గగ్గోలు పెట్టే మంత్రులే ఇప్పుడు ఇలాంటి రహస్య మంతనాలు జరపడం వారి ద్వంద్వ నీతికి నిదర్శనమని, జిల్లా యంత్రాంగం స్పందించ కపోతే హైకోర్టును ఆశ్రయిస్తామని హెచ్చరించారు. ఈ వ్యవహారంపై ఎన్నికల సంఘం తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని బీజేపీ డిమాండ్ చేస్తోంది.ఈ కార్యక్రమంలో నాయకులు దొంగల సత్యనారాయణ, నున్నా రవి, గుత్తా వెంకటేశ్వరరావు, నల్లగట్టు ప్రవీణ్ కుమార్, వీరెల్లి రాజేష్, రవి రాథోడ్, అల్లిక అంజయ్య, దొడ్డ అరుణ, రవి గౌడ్, కొణతం లక్ష్మీనారాయణ, బోయినపల్లి సురేష్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.